REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 23-1-59

# జమీన్ రైతు

సంపుటి 31 ‡ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 4

# ఆంధ్ర రాజధానిలో యుగోస్లావియా దేశాధిపతి

## ప్రజాసమూహాలంటే వుత్సాహం- పాత శిధిలాలంటే వుదాశీనం!

( మా హైదరాబాదు విలేఖరి )

### శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారి అనారోగ్యం

ఆంధ్రశాసనసభలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గారికి యిటీవల తీవ్రంగా జబ్బుచేసి, మద్రాసు జనరల్ హాస్పిటల్లో తాత్కాలిక చికిత్సపొంది, 14 తేది వుదయం వైద్యం నిమిత్తం ఢిల్లీనుండి మాస్కో పోయారు.

సుందరయ్యగారికి యిదివరలో కడుపునొప్పిరాగా మద్రాసు జనరల్ హాస్పిటల్లో ఆపరేషన్ జరిగి, నెమ్మదించింది. ఇప్పుడు తిరుగా యిదివరకు ఆపరేషన్ జరిగినచోటనే పెప్టిక్ అల్సర్ ఏర్పడిందట. అతినీరసంగావుండిన సుందరయ్యగారివెంట మద్రాసు నుండి ఢిల్లీ వరకు వారి మేనల్లుడు డాక్టరు చెట్టి శేషారెడ్డిపోయి మాస్కోకు విమానం ఎక్కించివచ్చారు. సుందరయ్యగారు పరిపూర్ణ ఆరోగ్యాన్నిపొంది, త్వరలో స్వదేశంరావలెనని మా ఆకాంక్ష!

◆ ◆ ◆

కమ్యూనిస్టు నాయకులు ఎందువల్లనో చికిత్సకు మాస్కోకేపోతారు. ప్రపంచంలో మరెచ్చటా మాస్కోలోవలె ప్రవీణులైన డాక్టర్లు, సమర్థవంతమైన చికిత్సావిధానంలేక అన్నటనుకోతారో; లేక కమ్యూనిస్టేతర దేశాలలోని డాక్టర్లను నమ్మలేక రష్యాకు పోతారోననేది ఒకసన్నిసందేహం. బహుశా మాస్కోలో శారీరక ఆరోగ్యంతోపాటు; రాజకీయ సలహాలు, ఉద్బోధలుకూడా లభించే అవకాశముంటుందేమో! స్వర్గము, తీర్థముకూడా అక్కడేనేమో!

శ్రీ సుందరయ్యగారు మాస్కోలో వుండగనే, రష్యా కమ్యూనిస్టుపార్టీ 21-వ మహాసభ జరుగుతుండటం విశేషం.

గత వారమంతా రాజధానిలో సెలవులగా రోజులు గడిచిపోయాయి. ముందు సంక్రాంతి పండుగ సెలవులు రెండురోజులు, తరువాత మార్షల్ టిటో ఆగమనం సందర్భంలో రెండురోజులు సెలవులు. వీటితో స్కూళ్లు కాలేజీల్లోనే కాక ప్రభుత్వ కార్యాలయాల్లోకూడా నిత్యకృత్యాలు వాయిదా పడ్డాయి. గవర్నరు, మంత్రులు, ప్రభుత్వ ప్రధానోద్యోగులు అందరూ వచ్చినఆతిథులను సత్కరించడంలోను, వారికి తగు సౌకర్యాలు కలిగించడంలోను నిమగ్నులై పోయారు.

దంలోని ముస్లిములందరికీ పవిత్ర యాత్రా స్థలమునై, మహమ్మద్ ప్రవక్త జన్మించి ప్రబోధంచేసిన మక్కా, మదీనాలు ఈయన రాజ్యంలోనే ఉన్నాయి. హైదరాబాదు, సికిందరాబాదులలోని ప్రతిముస్లిము పౌరుడు, తమ శ్రీ జంతోసహా సౌ సవూద్‌ను దర్శించడానికి ఆనాడు వచ్చారని చెప్పవచ్చు. సౌ సవూద్ ఒక మిత్రరాజ్యానికి అధిపతి. అరడుగులకుపైగా పొడుగుండి, సినిమాల్లో, పుస్తకాల్లో మాసే అరేబియా జాతీయదుస్తులు ధరించిన ఆ వ్యక్తి చూడడానికి ఇతర మతస్థులవారుకూడా వేలసంఖ్యల్లో వచ్చారు. ఈయన వెళ్తున్న కారు క్రింద ఒక గోడిపడి చచ్చిపోయింది. దాని యజమానికి పరిహారంగా రూ. 500 లు సౌ సవూద్ బహూకరించిన సంఘటన ఇక్కడ చాలామందికి ఇంకా జ్ఞాపకముంది.

ఈరాజా, అరేబియాసౌసవూద్ హైదరాబాదు ప్రజలకు బాగా నచ్చారు. వారికే

### మేయర్లనూ, డ్రైవర్లనూఒకటే!

మార్షల్ టిటో హైదరాబాదు, సికిందరాబాదు నగరపాలక సంఘాధ్యక్షులకూ; ఆ నగరాలలో తన కార్లను నడిపిన డ్రైవర్లకూ చేతి గడియారాలు బహూకరించారు.

నిజమైన సోషలిస్టుగా టిటో మేయర్లకూ, డ్రైవర్లకూ ఒకే గౌరవం యిచ్చారన్నమాట!

ర్తగా, నాయకుడుగా అతని కార్యకలాపాలు తెలిసినవారికి ఇదేమంత వింతకాదు. కాని సాలార్జంగ్ మ్యూజియంలో ఏ వస్తువుపట్లనూ ఆయన ఆసక్తి చూపించకపోవడం కొంత చిత్రంగానే ఉంది. మ్యూజియమంతా చూడడానికి కనీసం అయిదారు గంటలైనా పదు

# విశ్వవిద్యాలయసన్మానం ఆనందాన్నికూర్చింది

సౌగద సవూదీ అరేబియారాజు, ఈరాజు గారు వచ్చినప్పుడు హైదరాబాదు ప్రజలు ఘనమైన స్వాగతం ఇచ్చారు. హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో ఇరానీదేశస్థులు చాలామంది వున్నారు. "ఇరానీచాయ్" (గోలని హోటలు ఇక్కడ ఉండదంటే అతిశయోక్తికాదు. నిషిద్ధమైనా కాకపోయినా అది తాగక తప్పదు. నగరంలో ప్రతివీధిలో, ప్రతిమూలా ఇరానీ రెస్టారెంట్ వుంటుంది. పైగా ఉదయం 5 గంటలనుంచి రాత్రి (?) 2 గంటలవరకు ఇవి తెరిచే వుంటాయి. ఒక సమయం స్థలం అంటూలేని పాత్రికేయులకు ఇవి చాలా అందుబాటులో వుంటాయి. ఆర్థికంగా వెనుకబడివున్న మాతృదేశాన్ని వదిలివచ్చే ఈరాజు దేశస్థులను ఈ హోటళ్లు నష్టంలేని జీవనోపాధిని చూపగలవు. హోటలు ఎవరు పెట్టుకున్నా, వీరి వస్తువులన్నీ ఒక కేంద్రసంస్థనుంచే వస్తాయి. ఒకరకంగా వీరు ఏ కమ్యూనిస్టులకూ అవసరంలేని సహకార క్రియ నిర్వహిస్తున్నారని చెప్పవచ్చును. రెస్టారెంట్లకు కావలసిన బన్, బ్రెడ్, కేక్స్, బిస్కట్లు, బటర్, అదిగాగల వస్తువులన్నీ ఈ కేంద్ర సంస్థే సరఫరా చేస్తుంది. ఆయినంగా వీరి పోటీఅంటూ వుండదు. వీరితోడు స్థానిక ముస్లిములుకూడా కలిసి ఈ రాజును దర్శనం చేశారు.

సవూదీ అరేబియా రాజకీయ విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ప్రపం

ఈ నగరం, ఇక్కడి సభ్యత నచ్చిందని చెప్పవచ్చును. కాని యుగోస్లావియా దేశాధిపతి సంగతి కొంచెం వేరుగా ఉంది.

మార్షల్ టిటోకు 66 సంవత్సరాలు నిండాయి. అయినా చెక్కుచెదరని ఆరోగ్యవతి నిది. అతని నడక వేగం, శారీరక పట్టు, అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించాయి. అతని మిలిటరీ జీవితం, చిన్ననాటినుంచి పార్టీ కార్యక

తుంది. మార్షల్ టిటో మాత్రం మ్యూజియమ్ భవనమంతా గంటసేపటిలో తిరిగి బయట పడ్డారు. ఎంతటి మహత్తర వస్తువును చూపాలని మ్యూజియమ్ అధికార్లు, ఉన్నతోద్యోగులు యత్నించినా అందుకేమాత్రం ఉత్సాహం చూపలేదు. మార్షల్ టిటో భార్య శ్రీమతి జోవాంకో బ్రోజ్ మాత్రం సువర్ణ,

—కొరవ 6-వ పేజీలో

మలబద్ధకము మిమ్ము క్రుంగదీయుచున్నదా!

## ఆరోగ్య లేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము' సేవించిన ప్రొద్దుననె ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అజీర్ణము, పొట్టమాలికను పోగొట్టి కడుపునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధినిచ్చును మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. కడుపునొప్పులు, కీళ్లనొప్పులు మలేరియాచలిజ్వరాలకు దివ్యౌషధం - రుచి సువాసనకలిగియుండును.

ప్రతియింట నుండదగిన సంజీవిని!

20 తులముల డబ్బి 2-0-0 ◆ శాంపిల్ డబ్బి 0-6-0

☞ అన్ని మందుల షాపులలో దొరకును.

బాబిలాన్‌ఫార్మసి, సుబేదారుపేట - నెల్లూరు

# హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

## భారత ప్రభుత్వ దృష్టిలో— హైదరాబాదుకు ఇంకా తగిన స్థానం లభించలేదు!

డిశెంబరు, జనవరి మాసాలలో హైదరాబాదు నగరంలో సభలు, సమావేశాలు, ఉత్సవాలు హెచ్చుగా జరుగుతూ వుంటాయి. ఈ రోజుల్లో ఇక్కడి శీతోష్ణస్థితి, వాతావరణం ఇలాంటి కార్యక్రమాలకు ఎంతో అనుకూలమైనది. అందుకే ఎన్నో అఖిలభారత సంస్థలు—ఇండియన్ సైన్సు కాంగ్రెసు లాంటివి—తమ వార్షిక సభలను ఇక్కడ జరుపుకుంటూ ఉంటాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిసరాలలో విశాల భవనాలు, సుందరమైన బాలికలు ఉండటం వల్ల ఇవి పీటికి తోడ్పడుతూ ఉంటాయి.

ఇండియన్ సైన్సు కాంగ్రెసు, అఖిల భారత విద్యామహాసభలాంటి సమావేశాలకు వందలాది, వేలాది ప్రతినిధులు, విదేశాల నుండి కూడ వస్తూ ఉంటారు. వీళ్ల వసతికి అనువైన, అధునాతన సౌకర్యాలుంటే పెద్ద హోటళ్లలేవి, బొంబాయి, మద్రాసులలో వలె, హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో లేకపోవడం ఒక్కొక్కప్పుడు చాలా ఇబ్బంది కలిగిస్తూ ఉండేది. ఈ ఇబ్బంది కారణంగా, భారతదేశానికి అప్పుడప్పుడూ వచ్చే విదేశ ప్రముఖుల దర్శనీయ ప్రదేశాలలో హైదరాబాదును భారత ప్రభుత్వం చేర్చకపోయేది. ఈ అసౌకర్యాన్ని తొలగించే ఉద్దేశంతో బూర్గుల రామకృష్ణరావు గారి హయాంలో హైదరాబాదు ప్రభుత్వం బొంబాయిలో విఖ్యాత హోటల్ నిర్వాహకులుగా పేరుపొందిన రిట్జ్ వారిని హైదరాబాదులో ఒక హోటల్ నిర్వహించవలసిందిగా కోరారు. వారికి ఒకప్పుడు నిజాం రెండవ కుమారుడు నివసిస్తూ ఉండిన "హిల్ ఫోర్టు" భవనాన్ని నామమాత్రపు అద్దెకు స్వాధీనపరచారు.

"హిల్ ఫోర్టు" భవనం దానిపేరు సూచిస్తున్నట్లు నగరం మధ్యలో ఎత్తైన కొండమీద కళ్ళకు ఇంపుగా కోటరూపంలో నిర్మింపబడిన అందమైన భవనం. "దిల్ కుశా", "లేక్ వ్యూ" ప్రభుత్వ అతిధి గృహాలతోడు రిట్జ్, పెర్సిస్ మొదలైనవి, అలాంటి హోటళ్ళు లేని కొరతను కొంతవరకు తీరుస్తున్నాయి. అయినా భారత ప్రభుత్వ దృష్టిలో హైదరాబాదుకు తగిన స్థానం ఇంకా లభించలేదనడానికి ప్రస్తుతం భారతదేశం పర్యటిస్తున్న అర్థర్ కోస్లర్ దర్శిస్తున్న నగరాలు తార్కాణం. ఆయన మద్రాసు వెళ్తున్నారు. కాని హైదరాబాదు రావడంలేదు. అలాగే యుహూదీ, మెన్యూన్, స్టీవెన్సన్, ఇలా ఎందరో హైదరాబాదు మీదుగా పయనించినప్పటికీ, నగరంలోకి మాత్రం రాలేదు. త్వరలో ఇండియా రానున్న పాల్ రాబ్సన్ కూడా ఇక్కడికి వస్తారని నమ్మకంలేదు. యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో మాత్రం వచ్చారు. అయితే ఇందుకు కారణం మా దేశ్యక్రితం ఆయన ఇండియాకు వచ్చినప్పుడు హైదరాబాదు రాలేదు. రెండవసారి వచ్చినప్పుడుకూడా ఒకసారి చూసిన ప్రదేశాలనే ఎందుకు చూడాలని కేంద్ర ప్రభుత్వం భావించి ఉంటుంది.

*

భారత లోక్ కాంగ్రెసు 8 వ వార్షిక సభను ఈ సంవత్సరం హైదరాబాదులో జరుపుతున్నారు. భారతదేశంలో రోడ్ల అభివృద్ధి ఎంత ప్రధానమైనదో వేరేచెప్పనక్కర

## నాటక, నృత్య, సంగీత కార్యక్రమాలు ప్రదర్శనాల్లో తలమానికం- రామాయణం, మేఘదూత నృత్యనాటికలు

లేదు. నాగపూర్ పథకం అనంతరం మరొక 20 సంవత్సరాల పథకానికి హైదరాబాదు సమావేశంలో పునాదులు వేశారు. అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంకూడా ప్రతి సంవత్సరం ఈ రోజుల్లోనే ఇక్కడ జరుగుతుంది. విజ్ఞానం, వినోదం, వాహ్యాళికి నగరవాసులకు ఒక నెలపాటు ప్రదర్శనం అవకాశం కల్పిస్తుంది.

పదిహేను 20 సంవత్సరాలక్రితం ముల్కి (స్థానిక) పరిశ్రమల ప్రోత్సాహం, అభివృద్ధి కోసం, ఉస్మానియా పట్టభద్రుల సంఘం వారు ఈ ప్రదర్శనలు జరిపించ నారంభించారు. కొంతకాలం తరువాత ఇది అఖిల భారత ప్రదర్శనగా ఒకఏడుకు ఒకఏడు విస్తృతస్థాయిన జరుగుతున్నది. ప్రేక్షకుల సంఖ్య వేలుదాటి లక్షల్లో ఉంటున్నది. కొంతపాతబడిన ప్రతిసంస్థలో ఇయట్ లోపాలు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రదర్శన సంఘంలోకూడా ఏర్పడ్డాయని వేరే చెప్పనక్కరలేదు. రెండు సంవత్సరాల క్రితం, ఈ ప్రదర్శనసంఘం నిర్వహించే ఎగ్జిబిషన్లలో — గత సంవత్సరంకూడా — సభ్యత, సంస్కారం కలవారు సహించలేని సంఘటనలు సంభవించాయనీ, తక్షణ పత్రికల్లోను నిర్వాహకుల్లోను ఉన్న లోపాలు, పలుకుబడికలవారు పలువురు వున్నందువల

—కొరవ 8వ పేజీలో

★ ★ ★ 'పద్మశ్రీ' గ్రహీతలు ★ ★ ★



ఈ సంవత్సరం రాష్ట్రపతిచే 'పద్మశ్రీ' బిరుదుతో సత్కరింపబడిన పెద్దలు

మొదటి వరుస: ఎడమనుండి-పద్మశ్రీ పతకం; సత్యజిత్ రాయ్ (చిత్రదర్శకుడు), శంభుమహారాజ్ (నృత్యాచార్యుడు); డాక్టర్ ఎస్. పార్థసారథి, ఎల్. ఏ. రామదాస్, (విజ్ఞాన శాస్త్రవేత్తలు).

రెండవ వరుస: శ్రీ మోటూరు సత్యనారాయణ; శ్రీమతి ఆర్. యస్. సుబ్బలక్ష్మి, శ్రీమతి ఫాతిమా ఇస్మాయిల్ (సంఘసేవికలు); శ్రీమతి దేవికారాణి, శ్రీమతి నర్గిస్ (సినీతారలు).

మూడవ వరుస: దేవకీకుమారబోస్ (చిత్రనిర్మాత), యం. టి. వ్యాస్ (విద్యావేత్త), కె. డి. సింగ్ "బాబు" (క్రీడానిపుణుడు), డాక్టర్ బి. పి. పాల్ (విజ్ఞాన శాస్త్రవేత్త), సర్దార్ బల్వంత్ సింగ్ పూరి (భారత రెడ్ క్రాస్ సంఘ ప్రధాన కార్యదర్శి).

నాల్గవవరుస: ఆచార్య రామచంద్రవర్మ (హిందీరచయిత, నైఘంటికుడు); డాక్టరు పి. నాగరాజరావు (ప్రభుత్వోద్యోగి); బ్రిగేడియర్ రాయ్‌సింగ్; పి. ఏకాంబర నాథన్ (అంబర్ చరఖా కనిపెట్టినవారు), డాక్టరు బి. ఆర్. శేషాచార్ (విజ్ఞానశాస్త్రవేత్త).

